# 8

# గుమ్మమును దాటి వెళ్లుట

దేవుని సన్నిధికి సన్నాహంతో వెళ్లాలా లేక శాంతంగా వెళ్లాలా? ఈ రెండూ లేక వీటిలో ఏదైనా కూడా మంచిదే, ఆ ప్రత్యేకమైన ఆరాధనా కూడికకు లేక ఆ కూడికలోని ఒక ప్రత్యేకమైన భాగానికి సంబంధించి ఏది తగినదై ఉంటుందో అది చేయవచ్చు. అది దేవునికి సహజమైన స్తుతి, భక్తిపూర్వకమైన ఆరాధన అయితే అందుకు తగినటువంటి వైఖరిని, లేక శరీర భంగిమ దాల్చవచ్చు. దేహ సంబంధమైన చర్య తానంతట అదే ఆరాధన కాదు. ఆరాధన హృదయపు చర్యయై ఉంటుంది. ఆరాధనా క్రియ ఎల్లప్పుడు దేవునియెడల యథార్థమైన హృదయ స్పందనయై ఉండాలి. మనం ఏమి చేసినా, ఆరాధించాలనే ఉద్దేశంతో చేయాలి. ఒకడు చేసేది ఏమైనా సరే, ఆరాధించాలనే ఎరుకైన ఉద్దేశం కానట్టయితే, అప్పుడు అది ఆరాధనయే కాదు. శరీరం అన్ని విధాలా సరియైన స్థలములో ఉండి, సరియైన కార్యములనే చేస్తూ ఉండవచ్చు, కాని అక్కడ హృదయం లేకుండాపోతే, ఆరాధనయే జరగడం లేదు.

ఒకడు ఆరాధించడానికి వచ్చాడు కాని సంఘ కూడిక యొక్క ద్వారం వద్ద నిలిచిపోయాడు. మరియు ఆరాధనా సమయమంతా అతడు అక్కడే ఉండిపోయాడు; ఆ వ్యక్తిని గూర్చి నీవేమనుకొంటావ్? కొన్నిసార్లు మనం మన మనస్సులోను, హృదయంలోను అలాగే చేస్తాం. మన శరీరాలు సంఘ కూడికలో ఉన్నాయి, కాని మన మనస్సులు ఎక్కడో ఉన్నాయి. జరిగే కార్యక్రమాల గుండా ఉద్రేకపూరితులమై వెళ్లుతుంటాం – పాటలు పాడుతుంటాం, ఆ మాటల్లోని సందేశాన్ని మనస్సున పెట్టడం లేదు, ప్రార్థన సమయాల్లో మన మనస్సులు దేశ సంచారం చేస్తున్నాయి. మన కొద్దిపాటి కానుకలు యిస్తున్నాం; త్వరగా అయిపోతే, మన పనుల్లోనికి వెళ్లాలనే తొందరపడుతున్నాం. ఒకడు ఆరాధనను ఆ విధంగా సమీపిస్తే, అప్పుడు అతని హృదయం గుమ్మం దాటి లోపలికి వెళ్లదు.

మరో ప్రక్క, వారికది యిష్టం గనుక సంతోషంగా సంఘ కూడికలకు వస్తూ ఉంటారు. వారు పెందలకడ వస్తారు, వెళ్లాలని తొందరపడరు. మంచి సమయంకొరకు వారక్కడ ఉంటారు. వారికి మంచి సమయమే ప్రాప్తించింది. జనులతో ఉండడం వారిని కలిసికొనడం, యితరుల జీవితాల్లో ఏమి జరుగుతుందో కనుగొనడం చూస్తారు. పాటలు పాడడాన్ని ప్రత్యేకించి కొందరు ఎంజాయ్ చేస్తారు – నాలుగు భాగాల పొందిక – అందులో వారి భాగాన్ని నొక్కి చెప్పి బాగా పాడతారు. ఆ మాటల్లోని సందేశానికి వారు ఎక్కువ శ్రద్ధ చూపలేకపోవచ్చు, మాధుర్యానికి ఎక్కువ ప్రాధాన్యతనిస్తారు. ఆలాటి ఆరాధికుల హృదయాలు కూడ గుమ్మానికి వెలుపలే నిలిచియుండవచ్చు – లేదా కనీసం ఎన్నడూ దేవుని సన్నిధానానికి రాకయే పోవచ్చు.

## ఆరాధించాలనే వాంఛచే

నీకు యిష్టమైనందువలననే నీవు ఆరాధనా కార్యక్రమములో పాల్గొన్నట్టయితే, ఆ ఉద్దేశం ప్రశ్నించదగినదైయుంటుంది. ఆరాధనలో మంచి సమయాన్ని గడపడాన్ని నేను వ్యతిరేకించను. ఆరాధన ఆరాధకునికి ఎంజాయ్‌బుల్‌గాను, ప్రయోజనకరంగాను ఉండునట్లు దేవుడు నిర్మించాడు. ఏదియెలాగున్నా, మంచి సమయంకొరకని ఉద్దేశించి వచ్చిన వ్యక్తి ఆరాధనను పోగొట్టుకొనవచ్చు, దేవుని ఆరాధించాలనే ఉద్దేశించిన వ్యక్తికి కూడ మంచి సమయం లభిస్తుంది, అయితే ఆరాధన యొక్క నిజమైన అర్థాన్ని అతడు పోగొట్టుకొనక పోవచ్చు. ఇతర ప్రజలతో, అందులో ప్రత్యేకించి ఒకే విశ్వాసం గల జనులతో కలిసియుండ గోరడం తప్పు కాదు. కాని ఆరాధనలో ఆయనతో ఉండాలనే మన కోర్కెయందు దేవుడు ఆనందిస్తాడు. ఆరాధన ఆకస్మికంగా జరుగదు. దేవుని ఆరాధించాలనే ఒకే ఉద్దేశంతో జనులు కూడినప్పుడు సంఘంగా ఆరాధన జరుగుతుంది. అదే ఉద్దేశం గల ప్రజలతో ఆరాధించడం మనలను దేవుని సన్నిధానానికి ఆకర్షించ వచ్చు. దేవుని సమీపించాలని, అలా చేయడానికి యితరులకు సహాయపడాలని ప్రతి ఆరాధికుడు మనస్ఫూర్తియైన ఉద్దేశంతో దేవుని సమీపించాలి.

కొన్ని సంవత్సరాల క్రిందట కొందరు బంధువులతో ఒక పెద్ద స్థానిక సంఘపు కూడికలో ఆరాధించ వెళ్లాను. హాలులో సగంవరకు ముందుకు వెళ్లాం. అక్కడ మా నలుగురికి సీట్లు దొరికాయి. వచ్చే యితరులకు కూర్చుండే అవకాశం కలిగించడానికి మేము ఒక ప్రక్కకు జరిగాం. పాటలు పాడడం ఆరంభమయ్యింది. చక్కటి దుస్తులు ధరించిన ఒక స్త్రీ వచ్చి నా ప్రక్క సీటును ఆక్రమించుకొంది. ఆమెకు సహాయం చేయడానికి, నా చేతిలో ఉన్న పాటల పుస్తకం ఆమెకు యిచ్చాను. సరిగ్గా ఆ పాట వద్దనే అది తెరిచి ఉంది, నా కొరకు మరొక పుస్తకాన్ని తీసికొన్నాను.

ప్రభురాత్రి భోజన సమయంలో, ఆమె తన డబ్బు సంచిలోని వస్తువులను కలదిప్పుతుంది. చివరకు చెక్కు బుక్కు తీసి చందాకు చెక్కు వ్రాయసాగింది. సరిగ్గా ప్రసంగ సమయం వచ్చింది. ప్రసంగికుడు మంచి సంగతులు చెప్పుతున్నాడు, నేను నోట్సు వ్రాసికొంటున్నా. నా ప్రక్కన కూర్చున్న స్త్రీ తిరిగి తన డబ్బు సంచిలో వెదకసాగింది. ఏదైనా వ్రాసుకునే దానికొరకు వెదకుతుందనుకున్నా, సహాయంగా ఉండగోరి నోట్సు వ్రాసికొనే కాగితం యివ్వజూచాను. ఆమె చిరునవ్వు నవ్వి వద్దు అన్నట్టు తల ఆడించింది. అంతలో ఒక చిన్న క్యాలిక్యులేటర్ బయటికి తీసింది. ప్రసంగీకుని మాటలు ఆలకిస్తున్నట్టుంది. అతడు ఒక పాయింటు చెప్పినప్పుడు అంగీకారంగా తలను ఊగిస్తుంది. కాని ఆ సమయాన్ని ఆమె బ్యాంకులో ఎంత డబ్బు ఉందో లెక్క చూచుకొనడానికి ఉపయోగించుకుంది.

తదుపరి, తన గోళ్లను మెరుగుపరచుకోడానికి సమయం తీసుకుంది. ప్రసంగీకుడు ముగించేలోపు తన డబ్బు సంచిలోనికి సమస్తం సర్దుకుంది. ఆమె ఆరాధించలేదనడం కేవలం నా ఊహ కావచ్చు, నేను ఆరాధించుటకు ఆమె నన్ను ఏ విధంగాను ప్రోత్సహించ లేదు. ఆరాధించడానికి ఆమె నన్ను ఏ రూపంగాను ప్రోత్సహించే ఏ కార్యమూ చేయలేదు.

ఆమె తన హృదయాన్ని గుమ్మానికి వెలుపల విడిచిపెట్టి, ఎక్కడైనా ఉండి, ఏదోయొకటి చేద్దామని తలంచిదేమోనని నా అనుమానం.

## ఆత్మపై దృష్టిని కేంద్రీకరించడమే గాని శరీరంపైన కాదు

తరచుగా, శరీరం అక్కడే ఉంటుంది కాని హృదయం యింటి వద్దనే ఉంటుందో లేక భౌతిక అవసరతల మీద కోర్కెలమీద కేంద్రీకరించబడియుంటుందో. చాలా వేడిగా ఉంది లేక చాలా అలసియుంది, ఆరాధనా కార్యక్రమం చాలా దీర్ఘంగా ఉంది అని దేహం ఇబ్బందిపడవచ్చు. ఆత్మ ఆత్మసంబంధమైన ఆహారంకొరకు అపేక్ష కలిగియుండగా, దేహం భౌతికమైన ఆహారం కొరకు అలమటించవచ్చు. ఒప్పందమందు, శరీర, ఆత్మ, ప్రాణములు కలిసి ఏకమైయుండాలి; ఈ మూడును ఆరాధనా విధానంలో కలిసిపోవాలి.

మనుష్యుని ఆత్మను "అంతరంగ పురుషుడని," భౌతిక దేహాన్ని "బాహ్య పురుషుడని" లేఖనాలు కొన్నిసార్లు సూచిస్తాయి. బాహ్య పురుషుడు కృశించిపోతాడు అంతరంగ పురుషుడు "దినదినము నూతనపరచబడుతున్నాడని" పౌలు కొరింథులోని క్రైస్తవులకు తెలియజేశాడు (2 కొరింథీయులకు 4:16). బాహ్య పురుషునికిని, అంతరంగ పురుషునికిని మధ్య జరిగే సంఘర్షణను గూర్చి అతడు రోమీయులకు వివరించాడు (రోమా 7:22, 23). "ఆత్మ సిద్ధమే గాని శరీరము బలహీనమైయున్నదని" ప్రభువైన యేసు తన శిష్యులకు తెలిపారు (మత్తయి 26:41బి).

ఈ సంఘర్షణ తరచుగా మన ఆరాధన మీద ప్రభావం చూపుతోంది. దేవుని ప్రసన్నతకు రావాలన్న పురుషుని అంతరంగ వాంఛ శరీరాన్ని జయించవలసియుంది. ఎందుకంటె దేవుని సింహాసనపు గదిలో శరీర సంబంధమైన వాంఛలకు స్థలముండదు. ఒక వ్యక్తి యొక్క శరీరం ఆరాధనా కార్యక్రమాల్లో నిమగ్నమైయుంటుంది; నరుని ఆత్మ దేవుని ఆత్మతో జతకూడినప్పుడు, నరుని హృదయం నిజంగా ఆరాధిస్తుంది. మనస్సు సంపూర్ణంగా అసూయతోను, పగతోను, తిరుగుబాటుతోను నింపబడియున్నా, కంఠం పాడగలదు, ప్రార్థించగలదు. దేవుని సింహాసనమును సమీపించాలనే వాంఛతో బాహ్య, అంతరంగ స్థితులు ఏకీభవించే పర్యంతం ఆరాధన జరుగదు.

శరీరాన్ని అలక్ష్యం చేయడం కష్టం. వ్యక్తిగత యిష్టాయిష్టాలను "అవసరతలుగా" మనం చూస్తాం. ఈ "అవసరతలు" తీర్చబడాలని మనం పట్టుపట్టడం యితరులలో ఆరాధనా అనుభవాన్ని పాడుచేస్తుంది, మన ఆరాధనను సహితం పోగొట్టుకునేలా చేస్తుంది. సంఘ కూడికకు హృదయాన్ని సిద్ధపరచుకోవలసియుంటుంది. ఇతరులకు క్షేమాభివృద్ధిని కలిగించి దేవుని ఆనందింపజేయడంలోనే పని కలిగియుండాలని స్పృహతో కూడిన తీర్మానం అందు చేర్చబడియుంటుంది. మనం ద్వారం వద్ద దేనినైనా విడిచివస్తే, లోకాన్ని, అది ఆశించే భౌతిక అవసరతలను వెలుపట విడిచిపెట్టాలి. మనం ఆత్మతో దేవుని సమీపించాలి.

## ప్రయాసను ముందు పెట్టడంచే

మన ఆరాధనలో గుమ్మం దాటి లోనికి వెళ్లలేని మరొక భావముంది. మన హృదయాలను ఆరాధనకు తోడుకొని వచ్చినా, నిజమైన ఆరాధనకు గుమ్మగుండా వెళ్లడానికి

గొప్ప ప్రయాసను మనం ముందుగా పెట్టవలసియుండవచ్చు. మనం "ఆత్మతో పాడవచ్చు మనస్సుతోను పాడవచ్చు"; "ఆత్మతో ప్రార్థించవచ్చు, మనస్సుతోను ప్రార్థించవచ్చు" (1 కొరింథీయులకు 14:15 చూడు; KJV) అయినప్పటికిని, నిజమైన ఆరాధనలోనికి మనం ప్రవేశించలేకపోయి ఉండవచ్చు. యథార్థమైన ప్రార్థనలోను, మన స్వరములెత్తి నిజంగా స్తుతి చేయడంలోను మనం తలపడియుండియు, ఆరాధన యొక్క లోతులను మనం అనుభవించక ఉండవచ్చు.

ఆరాధనా కార్యక్రమాలలో మనం పాల్గొన్నంత మాత్రంచేత మనం ఆరాధించామనే గ్యారంటీ లేదు. ప్రార్థన, స్తుతి (సాధారణంగా పాటలు పాడడం), ప్రభురాత్రి భోజనంలో పాలుపొందడం, లేఖనాలను చదవడం, ఉపదేశించడం లేక ప్రసంగించడం, కానుకల సమర్పణ అనే యివన్నియు ఆరాధనను వ్యక్తపరచేవే. దేవుడు ఏర్పరచిన ఈ మార్గాలలో ప్రతి ఒక్కటి దేవుని సముఖంలోనికి ప్రవేశించడానికి రూపించబడ్డాయి, అక్కడ నిజంగా ఆరాధన జరుగుతుంది. మన హృదయాలు తర్ఫీదు చేయబడి ఆరాధన అనే కళలో పెంచబడినట్టయితే మరోవైపు, ఈ పలు విధములైన మార్గాల్లో ఏ ఒక్కటైనా దేవుని సముఖానికి రావాలనే మనస్సు మనకు లేనట్టయితే, ఆరాధనకు సంబంధించిన మార్గాలన్నియు కలిసి కూడ నిజమైన ఆరాధనలోనికి మనకు సహాయం చేయలేవు.

స్తుతి చేయడం, ప్రసంగం, ప్రభురాత్రి భోజనంలో పాలుపొందడంలో పూర్ణంగా ఎంజాయ్ చేసినా, యింకను మనం దేవుని సముఖానికి రాలేకపోవచ్చు. *ఆరాధన అంటే ఏమో మనం నిజంగా గ్రహించినప్పుడు, ప్రయాణానికిని గమ్యానికిని మధ్య వ్యత్యాసాన్ని గుర్తించగలం.* ప్రయాణం ఆరాధించే మార్గాలచే సులభం చేయబడుతుంది. గమ్యము దేవుని సింహాసనం. అక్కడకు చేరినప్పుడు, ఆయన పరిశుద్ధమైన ప్రసన్నతను మనం మెచ్చుకోగలం, పూర్ణమైన ఆయన కాంతిలో చలికాచుకోగలం. పొర్లిపోతున్న ప్రేమతోను, అభిమానపు అబ్బురముతోను మన హృదయాలు ఆయనవైపుకు ఆకర్షింపబడతాయి. మన మనో భావాలను, కృతజ్ఞతాస్తుతులును, అభినందనను వ్యక్తపరచడానికి మాటలు చాలవు. దేవుని సింహాసనపు గదిలో, మన ఆత్మలు దేవుని ఆత్మతో ఏకమై ఆయనతో సంభాషిస్తాయి.

ఆయన సన్నిధికి ఆకర్షించబడి, ఆయన ఉద్దేశాలు మన జీవితంలో నెరవేర్చబడునట్లు ఆయనచే బలపరచబడు సాధనముగా దేవుడు ఆరాధనను రూపించాడు. ఆయన వెదకువాడు: మానవ చరిత్రలో దేవుని ప్రతి కార్యమును ఆయన తన స్వరూపమందు సృజించిన నరుని తనతో ఐక్యపరచుకొనుటకు వెదకడమైయుంది. దేవుడు మనతో సహవాసాన్ని కోరుతున్నాడు. సృష్టినుండి సిలువవరకు ఆయన మనలను వెంటాడాడు. పొంగిన ఎర్ర సముద్రపు నీళ్లనుండి ఖాళీ సమాధివరకు, మనలను తనవారిగా చేసికొని మనకు నిత్యజీవం ప్రసాదించాలని దేవుడు తన శక్తిని ప్రదర్శించాడు. అబ్రాహాము పిలువబడినది మొదలుకొని క్రీస్తువారి ఆరోహణంవరకు యుగములగుండా ఆయన వాగ్దానాలు మ్రోగాయి. మనతో ఆయన కోరిన సహవాసంలో, ఆయన ఉనికిని ఎరిగీయెరుగని లోకానికి తన శక్తి చేరునట్లు మనం ఆయన మార్గాలై ఉండాలని దేవుడు కోరుతున్నాడు. ఈ శక్తి మనకు అందుబాటులో ఉండే ఏకైక మార్గం ఆరాధన. మన

ఆరాధన ద్వారా, ఆత్మసంబంధమైన ఆయన బలము మనలో నింపబడుతుంది. ఆయన సన్నిధిలో ఉన్న మీదట మనం తిరిగి లోకంలో నడువ వెళ్లినప్పుడు, ఆ బలాన్ని మనం యితరులకు ప్రకాశింపజేయాలి.

## ముగింపు

ఆరాధన ద్వారా దేవునితో సహవాసం చేసినవారు సమాజపు కూడికను విడిచి పోవునప్పుడు, దేవుని సింహాసనం ఎదుటికి వెళ్లి వస్తున్నారన్న విషయం ఎరిగియుంటారు. దిన చర్యలకు వారు తిరిగి వచ్చినప్పుడు బలపరచిన, దేవుని ఎడబాయని ప్రసన్నత వారితో కూడ వెళ్లుతుంది. దేవుడు వారియందు నివసిస్తున్నందున వారు వ్యత్యాసమైన వారైయుండి (1 కొరింథీయులకు 3:16; 6:19), ఆయన వారి జీవితాలకు కేంద్రమును దృష్టి నిలుపు స్థానంగా మిగిలిపోతాడు. వారు ఆత్మసంబంధమైన పోషణను పొందుతారు. వారు దేవునితో నడువ సంసిద్ధులైయుండి, వారి దైనిక జీవితాలతో ఆయన కొరకు పనిచేస్తారు. దేవుడు వారిని ఏమైయుండ సృజించాడో వారు ఆలాగు రూపొందుతారు.